
సాక్షి
వైఎస్‌ఆర్‌ జిల్లా

మంగళవారం । 26 । మార్చి । 2024



మహిమాన్వితుడు.. జమాలయ్యస్వామి

మహిమాన్వితులు జమాలయ్యస్వామి ఉరుసు ఈనెల 26న జరగనుంది. రాయలసీమవ్యాప్తంగా భక్తులు ఉరుసుకు తరలివస్తారు. - 8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళ (సా.)	సహర్ బుధ (ఉ.)
కడప	: 6.30	5.01
పులివెందుల	: 6.33	4.56
ప్రొద్దుటూరు	: 6.32	5.05

గరిష్టం/కనిష్టం
38.8 /24.9

వాతావరణం

జిల్లాలో సోమవారం 24.9 -38.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.34 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. -వైవీయూ

న్యూస్‌రీల్‌

నేటి నుంచి ఇంటర్‌ మూల్యాంకనం

వైవీయూ : ఇంటర్మీడియట్‌ కెమిస్ట్రీ, హిస్టరీ సబ్జెక్టుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనం ఈనెల 26వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆర్‌ఐఓ బి. వెంకటసుబ్బయ్య తెలిపారు. స్పాట్‌ వాల్యుయేషన్‌కు సంబంధించిన అపాయింట్‌మెంట్‌ ఆర్డర్లు ఆయా జూనియర్‌ కళాశాలల జ్ఞానభూమి లాగిన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌ సంబంధిత అధ్యాపకులను రిలీవ్‌చేసి మూల్యాంకనంకు హాజరయ్యేలా చూడాలని కోరారు. హాజరుకాని అధ్యాపకులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



జి. సతీష్‌కుమార్‌

కడప స్పోర్ట్స్‌ : ఈనెల 31 నుంచి ఏప్రిల్‌ 4వ తేదీ వరకు బీహార్‌ రాష్ట్రంలోని బెగుతరయ్‌ జిల్లాలో నిర్వహించనున్న 52వ జాతీయ సీనియర్‌ పురుషుల హ్యాండ్‌బాల్‌ చాంపియన్‌షిప్‌ పోటీలకు జిల్లా క్రీడాకారుడు జి. సతీష్‌కుమార్‌ ఎంపికయ్యాడు. ఈనెల 9, 10 తేదీల్లో 52వ సీనియర్‌ అంతర్‌ జిల్లాల చాంపియన్‌షిప్‌లో ఈయన ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే ఏపీ జట్టుకు ఎంపికచేసినట్లు జిల్లా హ్యాండ్‌బాల్‌ అసోసియేషన్‌ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, లక్ష్మణ్‌ తెలిపారు. కమలాపురానికి చెందిన ఈయన ప్రస్తుతం బీపీఈడీ చేస్తున్నాడు. ఇప్పటికే వరకు ఎస్‌జీఎఫ్‌, అసోసియేషన్‌ పోటీల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్‌ విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు.సతీష్‌కుమార్‌కు జిల్లా హ్యాండ్‌బాల్‌ అసోసియేషన్‌ ఆర్గనైజింగ్‌ సెక్రటరీ పసుపులేటి పవన్‌కుమార్‌ అభినందనలు తెలిపారు.

22 నుంచి శిక్షణా తరగతులు

కడప కోటిరెడ్డిసర్కిల్‌ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేది నుంచి ఫోటో, వీడియోగ్రఫీ, సెల్‌ఫోన్‌ రిపేర్‌, సర్వీసింగ్‌, రిఫ్రిజిరేషన్‌, ఏసీ రిపేర్‌, సర్వీసింగ్‌లలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్‌ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయస్సులగల నిరుద్యోగత యువత ఈ శిక్షణకు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి ఉచిత వసతి, భోజన సౌకర్యంకల్పిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఇతర వివరాలకు 94409 05478, 99856 06866 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జెండా తీయించారు.. నేతల పోస్టర్లను మరిచారు

– టీడీపీ ఎన్నికల కోడ్‌ ఉల్లంఘన



ఎన్నికల కోడ్‌ అమలులో ఉన్నా తొలగించని టీడీపీ, జనసేన పోస్టర్లు



కాంప్లెక్స్‌ బయట జెండా తీయించారు.. టీడీపీ రంగులను అలాగే ఉంచారు

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కోడ్‌ ఉల్లంఘించింది. ఈ నెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్‌ అమలులో ఉండగా ఆ రోజు సాయంత్రం నుంచే అధికారులు మండల కేంద్రమైన చాపాడుతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, విగ్రహాలు, శిలాఫలకాలు, ఆయా పార్టీల జెండాలను తీయించడంతో పాటు రంగులను లేకుండా చేశారు. అయితే చాపాడులోని ప్రొద్దుటూరు రోడ్డులో గత సీపీఎస్‌ఆర్‌, సీబీఆర్‌ కాంప్లెక్స్‌లో నెల రోజుల క్రితం టీడీపీ కార్యాలయం పేరుతో టీడీపీ, జనసేన నాయకుల ఫొటోలు, మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్‌ నేపథ్యంలో టీడీపీ జెండాను మాత్రమే తీయించారు కానీ పోస్టర్లు తీయించలేదు.. రంగులను మార్చలేదు. వ్యాపార సముదాయంగా ఉన్న ఈ కాంప్లెక్స్‌లో ప్రతి రోజు వివిధ అవసరాల కోసం వచ్చి వెళ్లే ప్రజలు టీడీపీ పోస్టర్లు చూసి ఇక్కడ ఎన్నికల కోడ్‌ వర్తించదా.. లేక అధికారులు పట్టించుకోలేదా అని చర్చించుకుంటున్నారు.

22న రామయ్య కల్యాణం

- కలెక్టర్‌ విజయరామరాజు
- ఏప్రిల్‌ 16 నుంచి 26వ వరకు బ్రహ్మోత్సవాలు, 17న శ్రీరామ నవమి పర్వదినం
- ఎన్నికల కోడ్‌ అమలు పక్కాగా పాటించాలి



సమన్వయ సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌ విజయరామరాజు



సీతారాముల కల్యాణానికి సిద్ధంగా ఉన్న శాశ్వత కల్యాణ వేదిక

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు, కల్యాణ మహోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్‌ వి విజయరామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక టీటీడీ కళ్యాణ మండలం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం, ఎస్పీ సిద్దార్థ్‌ కౌశల్‌, జేసీ గణేష్‌ కుమార్‌, కడప నగర కమీషనర్‌ జీఎస్‌ఎస్‌ ప్రవీణ్‌ చంద్ర, అసిస్టెంట్‌ కలెక్టర్‌ మౌర్య భరద్వాజ్‌లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ మాట్లాడుతూ ఏప్రిల్‌ 16 నుంచి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ప్రధానంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు విషయంలో ఎన్నికల కోడ్‌ అమలులో ఉన్న నేపథ్యంలో ఎక్కడ కూడా మోడల్‌ కోడ్‌ ఉల్లంఘన జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో టీటీడీ అధికారులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ముఖ్యంగా ఏప్రిల్‌ 22న జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున భారీ భక్తజన సందోహం రావచ్చనే అంచనాతో అన్ని ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కల్యాణ వేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌చార్జ్‌గా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద అధికారులు, పోలీస్‌ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పార్కింగ్‌ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్‌ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణ వేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని టీటీడీ జేఈఓకు తెలిపారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్‌, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు, తాగునీరు, భక్తులకు అన్న ప్రసాదాలు, విద్యుత్‌ సరఫరా, ట్రాఫిక్‌ కంట్రోల్‌, ఆర్టీసీ రవాణా సౌకర్యం, కంట్రోల్‌ రూమ్‌ ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్‌, అగ్నిమాపక వాహనాలు తదితర అంశాలను ఎలాంటి కొరత లేకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్‌ ఆదేశించారు. 22వ తేది సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల సమయంలో కల్యాణోత్సవం చేస్తున్నందున విద్యుద్‌ దీపాలంకరణతోపాటు అత్యంత పటిష్ఠ భద్రతా చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్పీ సిద్దార్థ్‌ కౌశల్‌ మాట్లాడుతూ టీటీడీ అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసుల సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ విజయరామరాజు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, జిల్లా అధికారులతో కలిసి కళ్యాణ వేదిక, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ గంగాధర్‌ గౌడ్‌, కడప, జమ్మలమడుగు, బద్వేల్‌, పులివెందుల ఆర్డీఓలు మధుసూదన్‌, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సివిఎస్‌ఓ నరసింహ కిషోర్‌, ఎస్‌వీబీసీ సీఈఓ షణ్ముక కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు...

ఏప్రిల్‌ 16న సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 17వ తేది ఉదయం ధ్వజారోహణం (మిథున లగ్నం) సాయంత్రం శేష వాహన సేవ, 18న ఉదయం వేణుగానాలంకారం, సాయంత్రం హంసవాహన సేవ, 19న ఉదయం వటపత్రసాయి అలంకారం, సాయంత్రం సింహ వాహన సేవ, 20న ఉదయం నవనీత కృష్ణాలంకారం, సాయంత్రం హనుమత్‌ సేవ, 21న ఉదయం మోహినీ అలంకారం, సాయంత్రం గరుడసేవ, 22న ఉదయం శివధనుర్బాలంకారం, సాయంత్రం కళ్యాణోత్సవం (సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు) గజవాహనం, 23న ఉదయం రథోత్సవం, 24న ఉదయం కాళీయమర్ధనాలంకారం, సాయంత్రం అశ్వవాహన సేవ, 25న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజారోహణం, 26న సాయంత్రం పుష్పయాగం ఉంటుందని అధికారులు వివరించారు.

ఎన్నికల ఫిర్యాదులకు పరిష్కారం

– రూ.18,15,420 ల నగదు స్వాధీనం

కడప సెవెన్‌రోడ్స్‌ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై మొత్తం 201 ఫిర్యాదులు అందగా 199 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ వి.విజయరామరాజు తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై ఈ చర్యలు చేపట్టామన్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్‌లోని ఇంటిగ్రేటెడ్‌ కమాండ్‌ సెంటర్‌ ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేసింది.

ప్రింట్‌ మీడియా ద్వారా 45 ఫిర్యాదులు అందగా 45, కంప్లైంట్‌ మానిటరింగ్‌ యాప్‌/సీఈవో ద్వారా 23 ఫిర్యాదులు అందగా 23, డిస్ట్రిక్ట్‌ కాల్‌ సెంటర్‌ ద్వారా 3 ఫిర్యాదులు అందగా మూడింటిని, ఎన్‌జీపీఎస్‌ (1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా మూడింటిని, ఎన్‌జీఎస్‌పి (సిటిజన్‌) యాప్‌ ద్వారా 110 ఫిర్యాదులు అందగా 109, సోషల్‌ మీడియా ద్వారా 8 ఫిర్యాదులు అందగా 7, ఎల్రక్టానిక్‌ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా ఐదు, ఆఫ్‌లైన్‌ ద్వారా 4 ఫిర్యాదులు అందగా అన్నీ పరిష్కరించారు.

- ఎఫ్‌ఎస్‌టీ., ఎస్‌.ఎస్‌.టీ., పోలీసు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ టీమ్స్‌ ద్వారా చేపట్టిన సీజర్‌ మేనేజ్‌మెంట్‌ ప్రక్రియ ద్వారా కోడ్‌ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో రూ.18,15,420 ల మేర నగదు, రూ.9,53,170 ల విలువైన లిక్కర్‌, ఇతర వస్తువులను సీజ్‌ చేశామన్నారు. అలాగే 95 ఎఫ్‌ఐఆర్‌ కేసులు నమోదు చేశామని కలెక్టర్‌ వివరించారు.

చిన్నారులను ప్రచారానికి ఉపయోగించరాదు

కడప కోటిరెడ్డిసర్కిల్‌ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు చిన్న పిల్ల(14 ఏళ్లలోపు)లను రాజకీయ ప్రచారానికి ఉపయోగించరాదని ఉప కార్మిక కమిషనర్‌ శ్రీకాంత్‌నాయక్‌ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చిన్నారులను రాజకీయ ప్రచారానికి ఉపయోగిస్తే సెక్షన్‌ 3(1) ప్రకారం శిక్షార్హులవుతారని చెప్పారు.

రేపు సీఎం వైఎస్‌ జగన్‌ జిల్లా పర్యటన



కడప సెవెన్‌రోడ్స్‌ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. పర్యటన వివరాలు..

- ఉదయం 11.30 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి 12.20 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- 12.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 12.45 గంటలకు ఇడుపులపాయ హెలిప్యాడ్‌ వద్దకు చేరుకుంటారు.
- 12.50 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.00 గంటకు వైఎస్సార్‌ ఘాట్‌ వద్దకు చేరుకుని 1.20 గంటల వరకు అక్కడ నిర్వహించే ప్రార్థనా కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు.
- 1.30 గంటలకు ఇడుపులపాయనుంచి వేంపల్లె, వీఎన్‌ పల్లె, ఎర్రగుంట్ల మీదుగా రోడ్డు షో నిర్వహిస్తూ ప్రొద్దుటూరుకు చేరుకుని అక్కడ జరిగే బహిరంగసభలో పాల్గొంటారు.
- సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటల వరకు బహిరంగసభలో ముఖ్యమంత్రి గడుపుతారు.
- 5.00 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి దువ్వూరు, చాగలమర్రి మీదుగా రోడ్డు షో నిర్వహిస్తూ 6.30 గంటలకు ఆళ్లగడ్డ చేరుకుని ఆ రాత్రి అక్కడే బస చేస్తారు.

మేమంతా సిద్ధం సభకు ముమ్మరంగా ఏర్పాట్లు

లక్షా 50వేల మందికిపైగా ప్రజలు హాజరవుతారని అంచనా



సభ ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌ జిల్లా ప్రొద్దుటూరులో బుధవారం సాయంత్రం జరగనున్న మేమంతా సిద్ధం సభ నిర్వహణ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఉన్న తిమ్మయ్య కల్యాణ మండపం ఎదురుగా సభను నిర్వహించేందుకు వేదికను సిద్ధం చేస్తున్నారు. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రను చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం ఇడుపులపాయ నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర వీరపునాయునిపల్లి, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరుకు చేరుకోనుంది. సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ ప్రారంభం కానుంది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సభను విజయవంతం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను నాయకులను రమ్మని ఆహ్వానించారు. కడప పార్లమెంట్‌ నియోజకవర్గ పరిధిలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల నుంచి సభకు కార్యకర్తలు, నాయకులు హాజరు కానున్నారు. ప్రొద్దుటూరులో జరగనున్న తొలి ఎన్నికల బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు కృషి చేస్తున్నారు. ఇందు కోసం అన్ని జాగ్రత్తలు, చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ సెంట్రల్‌ ఆఫీస్‌ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జేసీఎస్‌ జిల్లా కోఆర్డినేటర్‌ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

బస్సు యాత్రకు ప్రత్యేక బందోబస్తు

వేంపల్లె: ఈ నెల 27న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే బస్సు యాత్రకు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన ఇడుపులపాయలోని బస్సుయాత్ర ప్రారంభమయ్యే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు చేరుకుంటారని, ఎటువంటి ఆటంకాలు జరుగకుండా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్‌, సీఐలు గోవిందరెడ్డి, చాంద్‌బాషా, ఎస్సై రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో సీఎం బహిరంగ సభకు స్థల పరిశీలన

పీలేరు : ఏప్రిల్‌ 2న కలికిరిలో జరగబోయే వైఎస్సార్‌సీపీ బహిరంగ సభకు ఆ పార్టీ నేతలు స్థల పరిశీలన చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసిల రఘురాం, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోమవారం సాయంత్రం స్థల పరిశీలన చేశారు. కలికిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో బహిరంగ సభకు అనువైన స్థలంకోసం రెండుమూడు చోట్ల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్‌ హరీష్‌రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ సభ రూట్‌ మ్యాప్‌

ప్రొద్దుటూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరులో నిర్వహించనున్న ఎన్నికల బహిరంగ సభ రూట్‌ మ్యాప్‌ ఇలా ఉంది. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్‌ మోహన్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఇడుపులపాయలోని వైఎస్సార్‌ ఘాట్‌ను సందర్శించనున్నారు. అక్కడి నుంచి వీరపునాయునిపల్లి, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల రోడ్డులోని వాసవి సర్కిల్‌కు చేరుకోనున్నారు. వాసవి సర్కిల్‌ నుంచి రింగ్‌ రోడ్డు మీదుగా పెన్నానగర్‌, ఈశ్వర్‌రెడ్డినగర్‌ చౌటపల్లె సర్కిల్‌ పరిధిలోని వైఎస్‌ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుంచి బైపాస్‌రోడ్డు మీదుగా సాయంత్రం 5 గంటలకు సభా వేదిక వద్దకు చేరుకోనున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్‌, ఎస్పీ

ప్రొద్దుటూరులో బహిరంగ సభ వేదిక వద్ద చేసిన ఏర్పాట్లను కలెక్టర్‌ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్‌ కౌశల్‌ సోమవారం సాయంత్రం పరిశీలించారు. సభకు ఏ వైపు నుంచి ప్రజలు వస్తారు, వాహనాల పార్కింగ్‌ గురించి స్థానిక నాయకులతో వారు చర్చించారు. రూట్‌ మ్యాప్‌ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌ విందు



కమలాపురం:ఇఫ్తార్‌ విందులో పాల్గొన్న ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి,ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్‌ మల్లికార్జునరెడ్డి , మేయర్‌ సురేష్‌బాబు తదితరులు



సాయినాథ శర్మతో వైఎస్సార్‌ సీపీ ప్రజా ప్రతినిధులు

కమలాపురం : పవిత్ర రంజాన్‌ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని కడప ఎంపీ వైఎస్‌.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక జామియా మసీదు నందు స్టేట్‌ హార్టికల్చర్‌ అడ్వైజర్‌ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌ విందుకు వారు హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు అందించి ఉపవాసాన్ని విరమింప జేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్‌ విందు మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ ఇచ్చి వారి అభ్యున్నతికి కృషి చేసింది మహానేత వైఎస్సార్‌ అని అన్నారు. అనంతరం ఆయన తనయుడు సీఎం వైఎస్‌.జగన్‌మోహన్‌ రెడ్డి మాత్రమే ముస్లింల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుతం చంద్రబాబు మతతత్వ పార్టీ బీజేపీతో కలిసి తిరుగుతున్నారన్నారన్నారు. అమిత్‌ షా 4 శాతం రిజర్వేషన్‌ అమలు చేయాలంటే, చంద్రబాబు సీఏఏ అమలుపరచడం తప్పేమీ కాదనడం హేయమన్నారు. సెక్యులర్‌ దేశంలో ఇలాంటి ప్రకటనలు చేసే చంద్రబాబుకు త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్‌ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్‌ బాబు, ఎంఎల్‌సీ రమేష్‌యాదవ్‌, వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సుధాకర్‌ రెడ్డి, మదీన దస్తగిరి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఇస్మాయిల్‌, హిదాయత్‌ పాల్గొన్నారు.

టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శిని కలిసిన నేతలు

టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాయినాథశర్మను ఎంపీ అవినాష్‌ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, ఆర్టీసీ ఛైర్మన్‌ మల్లికార్జున రెడ్డి, ఎంఎల్‌సీ రమేష్‌ యాదవ్‌ తదితరులు సోమవారం రాత్రి వారి నివాసంలో కలిసారు. వైఎస్సార్‌సీపీలో చేరాలని ఆయనను ఆహ్వానించారు. గత కొంతకాలంగా సాయినాథ శర్మ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌తో విభేధించి ఉండటం తెలిసిందే. వైఎస్సార్‌ సీపీ ప్రజా ప్రతినిధులు కలవడంతో సాయినాథశర్మ తన అనుచర గణంతో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారనే వదంతులకు పుల్‌స్టాప్‌ పడింది. మంగళవారం పెద్దచెప్పలిలో శర్మ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఈ నెల 27న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌ సీపీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు తెలిసింది.

కౌరవ సైన్యాన్ని ఎదుర్కొనేందుకు

విద్యార్థి లోకం సిద్ధం

కడప కార్పొరేషన్‌ : సార్వత్రిక ఎన్నికల్లో కౌరవ సైన్యాన్ని మరోసారి ఎదుర్కొనేందుకు విద్యార్థి లోకమంతా సిద్ధంగా ఉందని వైఎస్సార్‌సీపీ రీజనల్‌ కోఆర్డినేటర్‌ కె. సురేష్‌బాబు, ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అపూర్వ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పి. చైతన్య,జిల్లా అధ్యక్షుడు సాయిదత్త ఆధ్వర్యంలో 'మేమంతా సిద్ధం' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తయారు చేశారని, ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులకు బడులు తెరిచే రోజే పుస్తకాలు, యూనిఫారం, షూ, టై, బెల్టులు అందజేశారన్నారు. జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్య పథకాల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో నిర్వహించే బస్సుయాత్రను విద్యార్థులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రొద్దుటూరులో, 28న నంద్యాలలో, 29న కర్నూలు జిల్లాలో 'సిద్ధం' సభలు జరుగనున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూధన్‌ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్‌ యానాదయ్య, కడప జిల్లా విద్యార్థి నేతలు సందీప్‌, షాహిద్‌, శ్రీకాంత్‌, శివారెడ్డి, రుద్ర, షారూఖ్‌, అబ్దుల్‌, ప్రవీణ్‌, కార్తీక్‌, ప్రశాంత్‌ తదితరులు పాల్గొన్నారు.



మేమంతా సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మేయర్‌ కె. సురేష్‌ బాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు

క్లుప్తంగా

రూ. 6.77 లక్షలు నగదు సీజ్

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పలు చోట్ల ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించి సుమారు రూ.6.77 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వరాజుపేట సమీపంలో ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారి త్రిమూర్తిరెడ్డి తనిఖీ చేస్తుండగా దస్తగిరి వద్ద రూ.1.87 లక్షలను నగదును పట్టుకున్నారు. ఈ మొత్తానికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ మొత్తాన్ని ట్రెజరీకి అప్పగించారు. అలాగే నాలుగు రోడ్ల కూడలి వద్ద ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారి మహేశ్ తనిఖీ చేస్తుండగా ఫరూక్ వద్ద నుంచి రూ.4.90 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని కూడా ట్రెజరీకి అప్పగించామని వారు తెలిపారు.

దాడి సంఘటనలో ముగ్గురికి జైలు శిక్ష

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన మద్దూరి పెద్ద శంకరయ్యపై కర్రతో దాడి చేసిన సంఘటనలో ముగ్గురికి జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.భార్గవి ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించినట్లు మైలవరం ఎస్ఐ రెడ్డి సురేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మైలవరం మండలం వేపరాల గ్రామానికి మద్దూరి పెద్ద శంకరయ్యకు తూలబండి సుబ్బరాయుడు, తూలబండి లక్ష్మీదేవి, తూలబండి చెన్నకేశవులుకు మధ్య చిన్న సమస్యపై వాగ్వాదం జరిగింది. అనంతరం మద్దూరి పెద్ద శంకరయ్యపై ముగ్గురు కర్రతో దాడి చేశారు. ఈ సంఘటనలో శంకరయ్యకు రక్త గాయాలు కావడంతో 2015 సంవత్సరంలో మైలవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సోమవారం జడ్జి ఎస్.భార్గవి విచారణ జరిపి ఈ మేరకు శిక్ష విధించారన్నారు.

కరెంట్‌షాక్‌తో వ్యక్తికి గాయాలు

మదనపల్లె : చిత్తూరు జిల్లా చౌడేపల్లె మండలం కాటిపేరి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (65) పొలం వద్ద పనులు చేసుకుంటుండగా, స్టార్టర్ బాక్స్‌లో పొగలు వచ్చి మంటలు రావడంతో హడావుడిగా మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో కరెంట్ షాక్‌కు గురయ్యాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుబ్రహ్మణ్యంను కుటుంబ సభ్యులు మదనపల్లె ఆస్పత్రికి తరలించారు.

పెళ్లింట విషాదం

రోడ్డు ప్రమాదంలో వరుడి తండ్రి సహా మరొకరి మృతి


ఆదెన రామచంద్రారెడ్డి (ఫైల్)


వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గోపాల్‌రెడ్డి (ఫైల్)

ఒంటిమిట్ట : మరో రెండు రోజుల్లో పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట తీవ్ర విషాదం అలుముకుంది. వివాహ శుభలేఖలు పంచేందుకు వెళ్లిన వరుడి తండ్రితో పాటు మరో వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ దుర్ఘటన సోమవారం మధ్యాహ్నం ఒంటిమిట్ట మండలంలో జరిగింది.

ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన ఆదెన వెంకటరమణారెడ్డి వివాహం ఈనెల 28న జరగాల్సి ఉంది. బంధువులకు శుభ లేఖలు పంచేందుకు అతని తండ్రి రామచంద్రారెడ్డి(60), మరో వ్యక్తి ఎల్. వెంకటసుబ్బారెడ్డి అలియాస్ గోపాల్‌రెడ్డి(65)తో కలిసి ద్విచక్రవాహనంలో ఇంటి నుంచి బయలుదేరారు. ఒంటిమిట్టలోని బంధువులకు పెళ్లి పత్రికలు ఇచ్చారు. తిరిగి నడింపల్లికి బయలుదేరారు. ఇదే సమయంలో ఇద్దరు వ్యక్తులు మండల పరిధిలోని నరవకాటిపల్లిలో బంధువుల ఇంట్లో జరుగుతున్న ఓ కార్యక్రమానికి హాజరై కారులో వీరబల్లి మండలం సానిపాయికి వెళుతున్నారు. వారు ప్రయాణిస్తున్న ఏపీ39క్యూజీ 9120 నంబరు గల కారు కడప- చెన్నై జాతీయ రహదారిపై వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని ప్రథమ చికిత్స నిమిత్తం ఒంటిమిట్ట పీహెచ్‌సీకి తీసుకురాగా ఎల్.వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గోపాల్‌రెడ్డి(65) అక్కడే మృతి చెందాడు. కొన ఊపిరితో ఉన్న రామచంద్రారెడ్డిని కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశాడు. రామచంద్రారెడ్డికి ఇద్దరు కుతుళ్లు, ఒక్క కొడుకు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లకు వివాహం కాగా కుమారుడు రమణారెడ్డి వివాహం ఈనెల 28న జరగాల్సి ఉంది. సంతోషంగా పెళ్లి పనులు చక్కబెడుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరగడంతో మృతుల స్వగ్రామమైన నడింపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్.వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గోపాల్‌రెడ్డి

చెట్టుపై నుంచి పడి వృద్ధురాలికి గాయాలు


గాయపడిన లక్ష్మీదేవమ్మ

కురబలకోట : మండలంలోని చింతమాకులపల్లె గ్రామం నార్లపల్లెకు చెందిన లక్ష్మీదేవమ్మ అనే వృద్ధురాలు చెట్టుపై నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి సమీపంలోని వ్యవసాయ పొలంలో సోమవారం చింత చెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు పట్టుతప్పి కింద పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబీకులు గమనించి వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించినట్లు ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

నవశకం



వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. దయనీయ స్థితిలో ఉన్న సర్కారు బడుల రూపురేఖలు నాడు–నేడుతో ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. సొంతంగా సెంటు స్థలం కొనే స్థోమత లేక.. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదల సొంతింటి కల సాకారమవుతోంది. వెరసి పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

ఊహించని లబ్ధి చేకూరింది



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాల ద్వారా మా కుటుంబానికి ఊహించని విధంగా లబ్ధి చేకూరింది. అసలు ఇన్ని పథకాలు ఎవరి హయాంలోనూ మాకు వర్తించలేదు. మా పెద్ద కుమారుడు భైరవ బీటెక్ చదువుతున్నాడు. ఆ అబ్బాయికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా రూ.15వేలు లబ్ధి చేకూరింది. రెండో కుమారుడు భరత్ కుమార్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఆ అబ్బాయి 9వ తరగతిలో ఉండగా మొదటి సారి అమ్మ ఒడి ద్వారా ఆర్థిక సాయం అందింది. ఇప్పటికి మూడు సార్లు అమ్మ ఒడి ఆర్థిక సాయం అందుకున్నాం. ఇవి కాక నాకు కాపు నేస్తం, వైఎస్సార్ సున్నా వడ్డీ, ఆసరా, రైతు భరోసా, పంటల బీమా కింద మొత్తం రూ.2.68 లక్షల లబ్ధి చేకూరింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి గారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మాకు పక్కా ఇల్లు మంజూరైంది. ఇంత మేలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. జగనన్న మాకెంతో లబ్ధి చేకూర్చారు.

- వీరమల్లు పద్మావతి, ముసల్‌నాయునిపల్లె, మైదుకూరు మండలం


అమ్మ ఒడితో హాయిగా చదువులు



నా భర్త రాజేంద్ర సన్నకారు రైతు. మాకు ముగ్గురు పిల్లలు. శ్రావణ్ కుమార్ ఆరో తరగతి, యశ్వంత్ 2వ తరగతి, అజిత్ కుమార్ ఒకటో తరగతి చదువుతున్నారు. శ్రావణ్‌కుమార్ ఐదో తరగతిలో ఉండగా మొదటి సారి మాకు అమ్మ ఒడి ఆర్థిక సాయం మంజూరైంది. రెండో అబ్బాయి యశ్వంత్ రెండో తరగతిలో ఉండగా రెండోసారి సాయం అందింది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పేరుతో అందిస్తున్న ఆర్థిక సాయంతో పిల్లల చదువులు హాయిగా సాగుతున్నాయి. జగనన్న తోడు, వైఎస్సార్ సున్నా వడ్డీ తదితర పథకాలతో మా కుటుంబానికి ఈ ఐదేళ్లలో రూ.82,783 లబ్ధి చేకూరింది. జగనన్న పాలనలో ఇన్ని పథకాలతో ఆర్థిక సాయం అందుతుందని ఊహించలేదు. ఆయన మేలును మర్చిపోలేను.

- శెట్టి ప్రసన్న, ఆదిరెడ్డిపల్లె, మైదుకూరు మండలం

మహిమాన్వితుడు.. జమాలయ్యస్వామి


జమాలయ్యస్వామి దర్గా

- కృష్ణంపల్లె ఉరుసు ప్రారంభం
- రాయలసీమ వ్యాప్తంగా రానున్న భక్తులు


జమాలయ్యస్వామి మజార్

దువ్వూరు : ఆయన ఓ గొప్ప తపస్వి. నాడు కరువు రక్కసి కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్న ఈ ప్రాంత ప్రజల కోసం సురగంగను కురిపించిన గొప్ప సాధ్వి. అందుకే ఆయన మతాలకతీతంగా ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. ఆయనే దువ్వూరు మండలంలోని కృష్ణంపల్లెలో గ్రామంలో వెలసిన హజరత్ జమాల్‌వలి స్వామి. ఆయనను జమాలయ్య స్వామిగా కూడా పిలుచుకుంటారు. కృష్ణంపల్లె గ్రామంలోని వెన్నపూస ఎరికలరెడ్డి, నాగిరెడ్డి సోదరులకు చెందిన బావి, మామిడితోట ప్రదేశంలో సయ్యద్ జమాల్‌వలి స్వామి దర్గా నిర్మాణం జరిగింది. నేటికి ఈ వంశీయులే దర్గా ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. దువ్వూరు మండల పరిధిలోని చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారి పక్కన కానగూడూరు గ్రామానికి తూర్పున 2 కిలోమీటర్ల దూరంలో దర్గా ఉంది. జమాల్‌వలి స్వామి ఉరుసు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నెల 25న గంధోత్సవం జరిగింది. 26న ఉరుసు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాతో పాటు నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

బండలాగుడు పోటీలు

ఉరుసు సందర్భంగా మంగళవారం ఉదయం బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. మంగళవారం రాత్రి కృష్ణంపల్లె కళాకారులచే సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకాన్ని ఉచితంగా ప్రదర్శిస్తారు. అలాగే రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

సుబ్బారావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి


విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి

ఒంటిమిట్ట : కొత్తమాధవరంలో మరణించిన పాల సుబ్బారావు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి అన్నారు. సోమవారం పలువురు పద్మశాలి సంఘ నాయకులు సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబంలో మిగిలిపోయిన పెద్ద కూతురు నిత్య లక్ష్మీప్రసన్నకు మనోధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబానికి ఉన్న ఆర్థిక సమస్యలను సంఘం సభ్యులు కలిసి పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే అఖిల భారత పద్మశాలి సంఘం తరపున దాదాపు రూ.4 లక్షలు విరాళాలు ఇస్తామన్న హామీలు వచ్చాయన్నారు. ఇంటిపై ఉన్న అప్పు పోను మిగిలిన మొత్తాన్ని ఆయన పెద్ద కూతురు నిత్య లక్ష్మీప్రసన్న భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని తెలిపారు. కాగా, సుబ్బారావు కుటుంబానికి చెందిందంటున్న 3.10 ఎకరాల భూమికి సంబంధించిన రెవెన్యూ పత్రాలను తీసుకొస్తే ఒక న్యాయవాదిగా తాను ఉచితంగా న్యాయ సహాయం అందిస్తానని తెలిపారు. లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ స్వార్థం కోసం ఎవరూ రాజకీయాలు చేయవద్దని, వీలైతే తమకు సాయం చేసి, తమ భూమిని తమకు ఇప్పించాలని కోరింది. ఈ కార్యక్రమంలో కొత్తమాధవరం సర్పంచ్ మేరువ మురళి, పద్మశాలి సంఘం నాయకులు శ్రీరామదాస్ వెంకట్, ఎంఎస్ ఈశ్వరయ్య, బోడిచర్ల శివయ్య, పన్నెల చంద్రశేఖర్, బోడగల అనంతరామయ్య, ఎంఎం కృష్ణ, శ్రీరామదాస్ వెంకటకృష్ణ, వద్ది నరసింహులు, చెన్నా వెంకట కృష్ణయ్య, మేరువ మూర్తి, బోగా ఆనంద్, వద్ది నాగరాజు, చెన్నా చంద్రబాబు, మాడా జానకిరామయ్య, మేరువ రామకృష్ణయ్య పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో ఉపాధి కూలీ మృతి


ఉపాధి కూలీ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం : మండల పరిధిలోని జంభాపురం గ్రామానికి చెందిన గురివిరెడ్డి గారి గంగిరెడ్డి (62) తేనెటీగల దాడిలో మృతి చెందినట్లు ఉపాధి హామీ పథకం ఏపీఓ పార్థసారధి తెలిపారు. సోమవారం గొళ్లపల్లె వద్ద ఉన్న కాలువలో ఉపాధి పనులు చేస్తుండగా తేనెటీగలు దాడి చేశాయి. దీంతో స్పృహ కోల్పోయిన అతన్ని ఫీల్డ్ అసిస్టెంట్, తోటి కూలీలు 108 వాహనంలో కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. ఉపాధి హామీ తరఫున మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం అందజేయాలని సిబ్బందికి సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కమలాపురం పట్టణం పడమట వీధికి చెందిన గుజ్జుల శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సిబ్బందిని నియమించండి

కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో పాటు స్టాఫ్ కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, తక్షణం ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి డీఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. వైద్య సిబ్బంది కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం సిబ్బందిని నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

96 మద్యం సీసాలు స్వాధీనం

ముగ్గురి అరెస్టు


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో సెబ్ అధికారులు

ప్రొద్దుటూరు క్రైం : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు సెబ్ అధికారులు సోమవారం పట్టణంలో దాడులు నిర్వహించారు. దాడుల్లో బొమ్మల మణి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి బైక్‌తో సహా 96 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బొమ్మల మణికి మద్యం సరఫరా చేసిన సేల్స్‌మెన్‌లు రాజేష్, సుబ్బారెడ్డిలను కూడా అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ కిశోర్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మందక్రిష్ణ స్వార్థం కోసం మాదిగ జాతి తాకట్టు

ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్


సమావేశంలోమాట్లాడుతున్న పులి సునీల్ కుమార్

కడప కార్పొరేషన్ : తెలంగాణకు చెందిన ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ తన స్వార్థం కోసం జాతి యావత్తును తాకట్టు పెడుతున్నారని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న ఆయన టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి ప్రస్తుత ఎన్నికల్లో మాదిగల మద్దతు టీడీపీ, ఎన్‌డీఏ ప్రభుత్వానికి అని చెప్పడం దారుణమన్నారు. మాదిగ జాతి ప్రయోజనాలను ఆయన టీడీపీ, బీజేపీ కాళ్లకింద తాకట్టు పెట్టారని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకూ టీడీపీ అధికారంలో ఉందని, అప్పుడు ఎన్‌డీఏ ప్రభుత్వమే కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన వారు ఐదేళ్లు పూర్తయినా చేయలేదన్నారు. మందక్రిష్ణను ఏపీలోకి రాకుండా చంద్రబాబు నిషేధించారని గుర్తు చేశారు. కురుక్షేత్ర మహాసభ అని మాదిగలను బలిపశువులను చేశారని, అప్పుడు మాదిగలపై చంద్రబాబు పెట్టిన కేసులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొట్టివేయించారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలొచ్చేసరికి వారికి వర్గీకరణ అంశం గుర్తుకు వచ్చిందన్నారు. క్రిష్ణమాదిగ సిగ్గు లేకుండా వారికి మద్దతు పలకడం సరికాదన్నారు. మాదిగలను ప్రలోభాలకు గురిచేసి తన ప్యాకేజీని పెంచుకోవడానికే ఈ డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ మాజీ చైర్మన్ త్యాగరాజు, కంచుపాటి బాబు, శ్యామ్, రవి కుమార్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటే అడ్డుకోవడం దారుణం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి, బలరామిరెడ్డి

వేంపల్లె : పులివెందుల నియోజకవర్గంలో రైతులను ఆదుకునేందుకు వారి పొలాల్లో ప్రభుత్వం బోర్లు వేస్తుంటే టీడీపీ నాయకులు అడ్డుకోవడం దారుణమని సింహాద్రిపురం మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, రైతు అడ్వైజరీ కమిటీ కన్వీనర్ బలరామిరెడ్డి ఆరోపించారు. వేంపల్లెలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని రూరల్ మండలాల్లోని రైతుల పొలాల్లో భూగర్భంలో నీటి సామర్థ్యం తగ్గడంతో వైఎస్సార్ జలకల పథకం ద్వారా పార్టీలకతీతంగా బోర్లను వేసేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఐదెకరాల్లోపు ఉన్న ప్రతి రైతు పొలంలో బోరు వేసి విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కోడ్ రాకమునుపే మూడు నెలల కిందట రైతులకు బోర్లు మంజూరైనా, టీడీపీ నాయకులు కుట్రతో బోర్లు వేయరాదంటూ ఎన్నికల అధికారికి దరఖాస్తు చేశారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో రైతులకు మేలు చేయకపోగా, ఇపుడు టీడీపీ నాయకులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో వేముల జడ్పీటీసీ బయపురెడ్డి, మాజీ జడ్పీటీసీ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జలకళ పథకంపై రాజకీయం తగదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

చక్రాయపేట: రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ జలకళ పథకంపై రాజకీయం చేయడం టీడీపీ నాయకుడు బీటెక్ రవికి తగదని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, మండల జేసీఎస్ రామాంజులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు మంజూరైన బోర్లను పొలాల్లో వేయకుండా నిలిపి వేయించాలని బీటెక్ రవి అధికారులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఐదారు నెలల క్రితమే అర్హులైన వారికి బోర్లు మంజూరు చేయించారన్నారు. ఈ మేరకు ప్రొసీడింగ్స్ కూడా రావడంతో బోర్లు వేస్తున్నారని చెప్పారు. ఇది ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వచ్చిన పథకం కాదన్నారు. రైతుల పొలాల్లో వేసే బోర్ల విషయంలో రాజకీయం చేయవద్దని బీటెక్ రవికి హితవు పలికారు. ఈ సమావేశంలో వేదమూర్తి, గఫూర్, కిరణ్‌కుమార్ రెడ్డి, అర్షద్, నరసింహులు, గంగయ్య, మల్‌రెడ్డి, జయచంద్ర, చలపతి యాదవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

కత్తులతో దాడి

- నలుగురికి గాయాలు
- ఇరువర్గాలపై కేసు నమోదు


తీవ్రంగా గాయపడిన నాగేంద్ర

వేంపల్లె : స్థానిక గండి రోడ్డులో ఆదివారం రాత్రి మద్యం సేవించి కత్తులతో దాడికి దిగారు. నలుగురికి గాయాలయ్యాయి. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా తెలిపారు. గాయపడిన వారిని స్థానికులు గమనించి 108 ద్వారా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు నరసింహులు, శివ, శ్రీనివాసులు అనే ముగ్గురు మద్యం సేవించి ఉండగా నాగేంద్ర అనే వ్యక్తి అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు వీరిపై దాడికి దిగాడు. ముగ్గురికి కత్తి గాయాలయ్యాయి. అలాగే కత్తితో గాయపరిచిన నాగేంద్రను వారు వెంబడించి కత్తితో తీవ్రంగా గాయపరిచారు. దీంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

మదనపల్లె : పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న షేక్ ఆలీషా కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేశారు.

